



ప్రదర్శనను తిలకిస్తున్న విద్యార్థులు

# ఆకట్టుకున్న ఆర్‌అండ్‌డీ 'షో'

**రాయదుర్గం :** విద్యార్థులు రూపొందించిన పలు నమూనాలు ఆకట్టుకున్నాయి. గచ్చిబౌలిలోని ట్రిపుల్‌ఐటీలో ఆర్‌అండ్‌డీ షోకేస్-2017 పేరుతో నిర్వహిస్తున్న వైజ్ఞానిక ప్రదర్శన శనివారం ప్రారంభమైంది. దీన్ని ఎల్వీప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హైదరాబాద్ ఇండియా ఫౌండర్, చైర్మన్ డాక్టర్ గుల్లపల్లి ఎన్‌రావు ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు ప్రతియేటా నిర్వహించే ఈ ఆర్‌అండ్‌డీ షోకేస్‌తో తాము నేర్చుకున్న విజ్ఞానాన్ని ప్రదర్శించే చక్కటి అవకాశం లభిస్తుందన్నారు. ప్రారంభ కార్యక్రమంలో ట్రిపుల్‌ఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ పీజే నారాయణన్, ట్రిపుల్‌ఐటీ ఆర్‌అండ్‌డీ విభాగం డీన్ ప్రొఫెసర్ వాసుదేవవర్మ పాల్గొన్నారు. ఈ షోకేస్‌లో 400 నమూనాలను ప్రదర్శించారు. ముఖ్యంగా బిల్డింగ్‌సైన్స్ ఎర్త్‌కేక్ విభాగం విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు ఆకట్టుకున్నాయి. ఇందులో భాగంగా నిర్వహించిన డాటా సైన్స్ అండ్ ఎనలిస్టు ఐటీ ఫర్ అగ్రికల్చర్ రిసెర్చ్, విజువల్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, రోబోటిక్ ల్యాంగ్వేజ్ టెక్నాలజీస్, ఇన్ఫర్మేషన్ రెట్‌రేవల్ అండ్ ఎక్స్‌ట్రాక్షన్, సిగ్నల్ ప్రాసింగ్ అండ్ కమ్యూనికేషన్ ఎగ్జాట్ హ్యూమానిటీస్ వంటి నమూనాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి.

సాంకేతిక టెక్నాలజీ అందుబాటులోకి వచ్చినప్పటి నుంచి ఫిల్మ్‌మీడియాకు ప్రజల్లో ఆదరణ తగ్గలేదని వియుస్ చీఫ్ ఎడిటర్ చిట్టిపంతులు అన్నారు. ఆర్‌అండ్‌డీ షోకేస్‌లో భాగంగా మీడియా ఇన్వెస్టర్స్ అనే అంశంపై ఆయన మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా టెక్నాలజీ రంగం అభివృద్ధి చెందడంతో సోషల్‌మీడియా సాంకేతిక విప్లవం సంతరించుకుందన్నారు. ప్రజల్లో ప్రింట్‌మీడియాకు ఉన్న ఆదరణ తగ్గ లేదన్నారు. మీడియా రంగంలో నిజాయితీ, సామాజిక దృక్పథం, నికార్సైన వార్తలకు ప్రజల నుంచి ఆదరణ లభిస్తోందన్నారు.




ఉపన్యాసం ఇస్తున్న ఎడిటర్ చిట్టిపంతులు

## ఈ ప్రదర్శన ఎంతో ఉపయోగం



ఈ ప్రదర్శన తమలాంటి జూనియర్లకు ఎంతో ఉపయోగపడుతుంది. మేము ఇప్పటి వర కు ఒక వస్తువు గురించి తెలిసినప్పుడు ఇంతేనా అనుకునేవాళ్లం. కానీ ఆ వస్తువు గురించి వివరించి దాని ఉపయోగాలు ఇక్కడ చెబుతున్నారు.

- వైష్ణవి, ట్రిపుల్‌ఐటీ బిల్డింగ్‌సైన్స్ సెకండ్ ఇయర్

## నమూనాలు తెలుసుకునేందుకు వచ్చా : జేయేష్ భానుషా



ఆర్‌అండ్‌డీ సోకేష్‌లో ప్రదర్శించిన నమూనాలు తెలుసుకునేందుకు వచ్చా. ఇక్కడ కొత్తకొత్త అంశాలు తెలుసుకునేందుకు వీలు కలుగుతంది. ఈ ప్రదర్శన విద్యార్థులకే కాకుండా ఉద్యోగులకు ఉపయోగ పడుతుంది.



భూకంపాలకు సంబంధించిన అంశాలను వెల్లడిస్తున్న విద్యార్థులు





బిల్డింగ్ సైన్స్ విభాగంలో ప్రదర్శించిన ఇంటి నమూనాలు

# సత్తా చాటారు..

## ట్రిపుల్ ఐటీలో ఆర్ అండ్ డీ షోకేస్ అదుర్స్

ట్రిపుల్ఐటీ విద్యార్థులు తమ నైపుణ్యాన్ని ప్రపంచానికి చాటి తమ సత్తాను చాటారు. వినూత్న ఆలోచనా విధానలతో ఏడాది కాలంగా తాము చేసిన పరిశోధనల ఫలితాలను వివిధ ఎగ్జిబిట్ల రూపంలో రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ప్రదర్శన ద్వారా ప్రదర్శించారు. గచ్చిబౌలిలోని ట్రిపుల్ఐటీలో 16వ వార్షిక ఆర్ అండ్‌డీ షోకేస్–2017 శనివారం ప్రారంభమైంది. ప్రదర్శనను ట్రిపుల్ఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ పిజే నారాయణన్ ప్రారంభించారు. విద్యార్థులు రూపొందించిన 337 ఎగ్జిబిట్లను ప్రదర్శనలో ఉంచారు. ఇది ఆదివారం కూడా కొనసాగుతుంది. విద్యార్థులు, ఇన్వెస్టర్లు, పరిశ్రమలకు చెందినవారు, స్టార్టప్ సంస్థల వారు తిలకించేందుకు అవకాశం ఉంటుంది. ట్రిపుల్ఐటీలో 15 ఏళ్ళుగా ఈ ఆర్ అండ్ డీ షోకేస్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం ఆనవాయితీ.. – రాయదుర్గం

### ఇళ్ల నిర్మాణ చరిత్ర



మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఇళ్ల నిర్మాణంపై ఏర్పాటు చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. పురాతన కాలం నాటి ఇళ్లనుంచి నేటి ఆర్‌సీసీ పక్కా భవనాల వరకు వివిధ ఆకృతులతో కూడిన ఇళ్ల నమోనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వీటిని ఎర్త్‌క్వేక్ ఇంజనీరింగ్ రీసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఇళ్ల నిర్మాణంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఈఈఆర్‌సీ విద్యార్థులు 'కాలమ్స్ స్ట్రాంగ్స్...వీక్ బీమ్' పేరిట ప్రదర్శనలో ప్రత్యేకంగా అవగాహన ఎంటెక్ విద్యార్థి తరుణ్‌రాజ్, శ్రీకాంత్ కల్పిస్తున్నారు. నిర్మాణదారులు కొన్ని మెళకువలను పాటిస్తే భూకంపాలను తట్టుకొనే ఇళ్ళ నిర్మాణం అవుతుందని వారు పేర్కొన్నారు.

### షో కోసం వరంగల్ నుంచి వచ్చా



ట్రిపుల్ఐటీ హైదరాబాద్‌కు ఇంజనీరింగ్ కళాశాలల్లో ప్రత్యేక స్థానం ఉంది. ఇందులోని ఆర్ అండ్ డీషోకేస్‌ను చూడాలని వరంగల్ నుంచి వచ్చాను. ఇక్కడి ప్రదర్శన, వాటి వివరణ విధానం ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. ఎలా ఉంటుందో చూడాలని ప్రత్యేకంగా రావడం, ఇక్కడి ప్రదర్శన ఆకట్టుకుంది. ప్రతియేటా తిలకించాలని ఉంది. అందరూ తిలకించేలా ఏర్పాట్లు చేస్తే మరింతగా ప్రాచుర్యం పొందేందుకు అవకాశం ఉంటుంది. –అక్షిత్, వరంగల్ ఇంజనీరింగ్ విద్యార్థి



### ఆకట్టుకుంటున్న 'డ్రీమ్ వ్యూ' కెమెరా.

ఒక ప్రాంతం మొత్తంతో కూడిన పూర్తి చిత్రాలను ప్రత్యక్షంగా తిలకించేలా వినూత్న కెమెరాను డ్రీమ్‌వ్యూ అనే స్టార్టప్ సంస్థ రూపొందించింది. ట్రిపుల్‌ఐటీలో బీటెక్ డ్యూయల్ డిగ్రీ చేసే రోహన్, రజత్ అనే విద్యార్థులు తయారు చేశారు. డ్రీమ్‌వ్యూ పేరిట కెమెరా డిజైన్ చేశారు. 360 డిగ్రీలలో 3డీ ద్వారా ఆ ప్రాంతంలో జరిగే కార్యక్రమాలను ఎక్కడి నుంచైనా తిలకించే అవకాశం ఉంటుందని వివరించారు.

# ముగిసిన ఆర్ అండ్ డీ షోకేస్



**పురాతన కాలం నాటి ఇళ్లను ప్రదర్శిస్తున్న విద్యార్థులు**

**రాయదుర్గం:** ట్రిపుల్ ఐటీలో నిర్వహించిన రెండు రోజుల రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ షోకేస్–2017 కార్యక్రమం ఆదివారం ముగిసింది. గచ్చిబౌలిలోని ట్రిపుల్‌ఐటీలో ఆర్ అండ్ డీ షోకేస్ ఎగ్జిబిషనల్ 20 పరిశోధనా సంస్థల ద్వారా 337 ఎగ్జిబిట్లను ప్రదర్శనలో ఉంచారు. ఏడాది పొడవునా విద్యార్థులు చేసిన పరిశోధనలతో రూపొందించిన వాటిని ఈ ప్రదర్శనలో ఉంచడం ఆనవాయితీగా వస్తోంది. ప్రధానంగా భూకంపాలకు తట్టుకొని ఇళ్ల నిర్మాణం ఎలా నిర్మించుకోవాలో ఎర్త్ క్వేక్ ఇంజనీరింగ్ రీసెర్చ్ సెంటర్ ద్వారా ఏర్పాటు చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. దీంతో పాటు రోబోటిక్స్, ఈ–సాగు, వ్యవసాయంతో ఐటీ వినియోగం, భద్రత కోసం రూపొందించిన యూనివర్సల్ మల్టీపర్పస్ యాక్సిలరేటర్, 3డీ, 360 డిగ్రీస్ కెమెరా వంటివి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ట్రిపుల్‌ఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ పీజే నారాయణన్ మాట్లాడుతూ.. పరిశోధనలు పరిశ్రమల దృష్టి ఆకర్షించేందుకే ఈ ప్రదర్శన నిర్వహించామన్నారు. కార్యక్రమంలో ట్రిపుల్‌ఐటీ ఆర్ అండ్ డీ డీన్ వాసుదేవవర్మ, రిజిస్ట్రార్ ప్రదీప్ రామన్‌చర్ల, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి Mon, 20 February 2017
epaper.sakshi.com//c/16985511